క్లుప్తంగా

ఆదర్శవంతంగా సంక్షేమ పథకాలు

కలికిరి: రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాల సాగిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ అన్నారు. మండలంలోని పల్లవోలు గ్రామంలో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంక్షేమ పథకాలు డాష్ బోర్డును ఆవిష్కరించి, గడిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బిబి ఆయేషా, జేసీఎస్ మండల కన్వీనర్ రెడ్డెప్ప, ఇస్తియాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబీతాపై నేడు సమావేశం

బి.కొత్తకోట: తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఓటర్ల జాబీతా, అభ్యంతరాలపై మంగళవారం మదనపల్లె హెచ్ఎన్ఎస్ఎస్ భూసేకరణ ఎస్‌డీసీ కార్యాలయంలో గుర్తింపు పొందిన పార్టీల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహిస్తున్నట్టు ఈఆర్ఓ ఎస్.రాఘువేంద్ర తెలిపారు. పార్టీల ఇన్‌చార్జ్‌లతోపాటు ఆరు మండలాలకు చెందిన తహసీల్దార్లు సమావేశానికి హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసారు.

చట్టాలపై అవగాహన అవసరం

ములకలచెరువు: పోలుసు చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సీఐ తమ్మిసెట్టి మధు అన్నారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో విద్యార్థులకు అయన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుతో పాటు సమాజ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, యంత్రాలు, చట్టాలపై అవగాహన కల్పించారు.

నేలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

నిమ్మనపల్లె : పవిత్ర కార్తీక మాసం సందర్భంగా మండల పరిధిలోని తవళం శ్రీ నేలమల్లేశ్వరస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కి విశేష అలంకరణ చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారిణి మంజుల, ఆలయ అభివృద్ధి కమిటీ తాత్కాలిక సభ్యులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో కార్తీకమాస పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

బి.కొత్తకోట: ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ పీఆర్.మనోహర్ అన్నారు. సోమవారం స్థానిక ఒకటవ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలోని 800 కుటుంబాలకు 2019 జూలై నుంచి 2023 అగష్టు వరకు వివిధ పథకాల ద్వారా రూ.24 కోట్ల ఆర్థిక ప్రయోజనం పొందిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. సమావేశంలో సచివాలయాల కన్వీనర్లు, నగర పంచాయతీ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలపై విచారణ



ఆరోగ్యశ్రీ సేవలపై విచారిస్తున్న లోకవర్ధన్

కలికిరి: ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స పొందిన బాలింతకు అందిన సేవలపై ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ లోకవర్ధన్ విచారించారు. మండలంలోని పల్లవోలు గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి ప్రసవం నిమిత్తం మదనపల్లి పట్టణంలోని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుంది. అక్కడి సోమవారం డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ పల్లవోలుకు చేరుకుని ఆరోగ్యశ్రీ ఉచిత సేవలపై విచారించారు. శిశువుకు స్థానిక వెల్‌నెస్ సెంటర్‌లో క్రమ తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు.

కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

కురబలకోట: అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న గుర్రంకొండ మండలం ఎల్లంపల్లె గ్రామానికి చెందిన గుడిసి రెడ్డెప్ప (35)ను సోమవారం అంగళ్లు క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేశారు. అతడి నుంచి 272 హైవార్డ్స్ చీర్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు మదనపల్లె ఎస్ఈబీ ఎస్ఐ అంజాద్ బాషా తెలిపారు. మద్యం సరఫరాకు వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

పెద్దతిప్పసముద్రం: మండలంలోని పులికల్లు జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈఓ-2 గౌస్‌పీర్ తనిఖీ చేసారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వండాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆయన మండల కేంద్రంలోని ఉర్దూ స్కూల్‌లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు.

సంక్షేమ ప్రదాత జగనన్నను ఆశీర్వదించండి

– ఎమ్మెల్యే నవాజ్‌బాషా



వై ఏపీ నీడ్స్ జగన్ బ్రోచర్స్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : వైఎస్సార్ సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి కుల,మత,పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి, మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మండలంలోని బొమ్మనచెరువు పంచాయతీ సచివాలయ పరిధిలోని మందబండలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు సర్పంచ్ దండుకరుణాకర్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి ఘనస్వాగతం పలికారు. తొలుత సచివాలయంలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ... రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా విప్లవాత్మక పరిపాలనతో చేసిన మంచిని వివరించడంతో పాటు అధికారంలో ఉండగా చంద్రబాబు చేసిన మోసాలను గుర్తుచేయడమే లక్ష్యంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేనిఫెస్టోలో 99శాతానికి పైగా హామీలను నెరవేర్చి, చెప్పినవే కాకుండా చెప్పనవి కూడా అమలు పరిచిన ఏకైక సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అనంతరం మందబండలో వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బొమ్మనచెరువు సర్పంచ్ దండుకరుణాకర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ శరత్‌రెడ్డి, గణేష్, నారాయణస్వామి, ఎంపీటీసీ రామచంద్ర, ఈశ్వరమ్మ, రెడ్డెప్పరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ కత్తిరాజా, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే గడప గడపకు

ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకునేందుకు, ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. సోమవారం మండలంలోని పోతబోలు పంచాయతీలో సర్పంచ్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు లబ్ధి పత్రాలను అందజేశారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా? పథకాల మంజూరులో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేశారా? అని అడుగుతూ ముందుకు సాగారు. స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశచరిత్రలోనే మేనిఫెస్టోలోని హామీలన్నింటినీ నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. ఎవరి ప్రభుత్వంలో మంచి జరిగిఉంటే వారికి తమ మద్దతు తెలిపి రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పోతబోలు నాగరాజ, ఎంపీటీసీ వెంకటేష్, వైఎస్సార్ సీపీ నాయకులు రత్నమయ్య, కృష్ణప్ప, లక్ష్మీపతి, కరీముల్లా, మస్తాన్, రమణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మీ ఆశీస్సులు, దీవెనలు జగనన్నకు ఎల్లప్పుడు ఉండాలి

రామసముద్రం: మీ ఆశీస్సులు, దీవెనలు ఎల్లప్పుడు జగనన్నకి ఉండాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం వైఏపీనీడ్స్ జగన్ కార్యక్రమాన్ని అరికెల పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం జగనన్న పేద ప్రజలను ఆదుకునేందుకు కుల, మత , రాజకీయ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మండలంలో 90 శాతం రోడ్లు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీలు రమణారెడ్డి, గంగాధర్‌నాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కృష్ణారెడ్డి, కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, నాయకులు భాస్కర్‌గౌడ్, తిమ్మయ్య, కృష్ణప్ప, శివ, వేణుగోపాల్‌రెడ్డి, ప్రకాష్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కేదారేశ్వర వ్రతం



వాల్మీకిపురం: నోములు నోచుకుంటున్న మహిళలు

పీలేరు రూరల్ : స్థానిక శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీక సోమవారంను పురస్కరించుకుని మహిళలు కేదారేశ్వరస్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేపట్టారు. అనంతరం పలువురు మహిళా భక్తులు ఆలయంలో కేదారేశ్వర స్వామి వ్రతం చేపట్టి నోములు నోచుకున్నారు. నోము దారాలు ధరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నోముల వ్రతం గూర్చి కథను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో..

వాల్మీకిపురం: స్థానిక కోనేటివీధిలోని శ్రీ లక్ష్మీకామేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసంను పురస్కరించుకొని మొదటి సోమవారం మహిళలు సామూహిక కేదారేశ్వర నోములు నోచుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలను ప్రారంభించి, స్వామివారికి పంచామృతాభిషేకం, బిల్వార్చన, తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలో సామూహికంగా మహిళలు కేదారేశ్వర నోములను నోచుకున్నారు. కేదారేశ్వర వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు.

కేదారనోముల వ్రతం

మదనపల్లె సిటీ: కార్తీకమాసం పురస్కరించుకుని మొదటి సోమవారం కేదార గౌరీనోముల వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక బెంగళూరు రోడ్డులోని శ్రీ యోగభోగేశ్వరస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. ఆలయంలోని మండపంలో కేదార నోముల వ్రతంను అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ నిర్వహించారు. కేదారగౌరీ నోములవ్రత కథను భక్తులకు వినిపించారు.

సహకార బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

– పీఏసీఎస్ చైర్మన్ దండుకృష్ణారెడ్డి

మదనపల్లె : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ దండుకృష్ణారెడ్డి అన్నారు. అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు బ్యాంకులో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా చివరిరోజైన సోమవారం బ్యాంకు వద్ద సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ దండుకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఇతర బ్యాంకులతో పోలిస్తే సహకార బ్యాంకుల్లో తక్కువ వడ్డీతో రుణాలు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో డివిజనల్ కో ఆపరేటివ్ కార్యాలయ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రవీణ్‌కుమార్, దుర్గమ్మ, డైరెక్టర్లు గజ్జలమూడి చలపతినాయుడు, పొగాకువీరప్రతాప్, సీఈఓ పి.కరుణాకర్‌రెడ్డి, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెను ఆదర్శంగా నిలపాలి



మాట్లాడుతున్న ఎంపీపీ అనసూయమ్మ

తంబళ్లపల్లె: అభివృద్ధిలో తంబళ్లపల్లెను ఆదర్శంగా నిలపాలని ఎంపీపీ అనసూయమ్మ కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఇంకా ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించే చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు వారి శాఖల లోజరిగిన అభివృద్ధి, చేపట్టే కార్యక్రమాల వివరాల నివేదికలను సభకు వివరించారు. సమావేశంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు చినరెడ్డి, మండల అభివృద్ధికమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా, సింగిల్‌విండో చైర్మన్ భార్గవ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కరీమ్, కోటిరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి



ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో జి.వి. రాకేష్‌రెడ్డి

పీలేరు : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు జి.వి. రాకేష్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కట్టుకాలువ వీధి, గాంధీరోడ్డు, జెండామాను ప్రాంతాల్లో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలో ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన పథకాలు, గత ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన పథకాల మధ్య తేడా గమనించాలని సూచించారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంగా జగనన్న పథకాలు అమలు చేశారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్టెడ్ సభ్యుడు షఫీ, నాయకులు హుమయూన్, కంభం భాస్కర్‌రెడ్డి, ఎస్.వి. చలపతి, హబీబ్‌బాషా, మహేష్, సురేంద్రరెడ్డి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యం



కలకడ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల

గుర్రంకొండ: రాష్ట్రాభివృద్ధి వైఎస్ జగన్‌తోనే సాధ్యమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక గోల్డెన్ ప్లాజా కల్యాణ మండపంలో మండల పార్టీ కన్వీనర్ ముక్తియార్ ఆలీఖాన్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు ఎన్ని జిమ్మిక్కులూ చేసినా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి జగనన్న రెండోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వలంటీర్, సచివాలయ వ్యవస్థలను వెంటనే రద్దు చేస్తారన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందిస్తున్న నవరత్నాల పథకాలన్నింటిని టీడీపీ వాళ్లు తొలగిస్తారన్నారు. దేశంలో ఉన్న అన్నిసర్వేల్లో ప్రజల్లో మంచి వైఎస్సార్ సీపీ పట్ల మంచి సానుకూల స్పందన ఉందని తేలిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటూ కీలకమన్నారు. నాయకులు, కార్యకర్తలు ఓటరు జాబితాపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో మండల పార్టీ కన్వీనర్ ముక్తియార్ ఆలీఖాన్, మండల ఆర్బీకే చైర్మెన్ జయచంద్రారెడ్డి, మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర, వైస్ఎంపీపీ కరుణాకర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు కందుల గుణశేఖర్, అప్పల్ల, ఎల్వీరమణ, మాజీ ఎంపీపీ జమీర్, సర్పంచ్‌లు గోపాల్‌నాయుడు, మస్తాన్‌రెడ్డి, జగన్మోహన్, ప్రకాష్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, రౌనఖ్‌భాషా,మాజీ సింగిల్‌విండో చైర్మెన్ వెంకటశివారెడ్డి పాల్గొన్నారు. పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి జగనన్న ఆవశ్యకతను తెలియజేయాలి

కలకడ : ముఖ్యమంత్రిగా తిరిగి 2024లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలనే ఆవశ్యకతను ప్రతి కుటుంబానికి తెలియజేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం కలకడలో కన్వీనర్ కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి వైఎస్సార్ సీపీ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి ప్రయోజనాల లబ్ధిని ఇంటింటికీ తెలియజేయాలని కోరారు. ఓటర్లలో మార్పు వచ్చిందని, సానుభూతుపరుల ఓట్లను తొలగించకుండా, అక్రమ ఓట్లు లేకుండా విధిగా కార్యకర్తలు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్‌నాయుడు, సచివాలయ కన్వీనర్ మోహన్ రాజ్, షావత్‌అల్లీఖాన్, ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ పురుషోత్తంనాయుడు, క్రిష్టారెడ్డి, సర్పంచ్‌లు శాంతమ్మ, ఆర్‌బికె చెర్మెన్ హరినాథరెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు జివికిషోర్, ఇనాయతుల్లా, ఆదిత్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

వాల్మీకిపురం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం శ్రీదేవి అన్నారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సావిత్రి, గ్రంథాలయ అధికారి రమాపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్రంకొండ: పుస్తక పఠనంతో మంచి విజ్ఞాన్ని పొందవచ్చని ఎంఈవో సురేంద్రబాబు అన్నారు. సోమవారం స్థానిక తెలుగు గ్రంథాలయంలో గ్రంథాలయ ఉత్సవాల ముంగిపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గతంలో నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లోగెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

కలికిరి: విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాల్లో పుస్తక పఠనం అలవచుకోవాలని ఎంఈఓ నాగార్జున అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసిన ఆయన గ్రంథాలయాల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. పోటీ పరీక్షలకు గ్రంథాలయాల్లో పుస్తకాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. అనంతరం వ్యాసరచన, వకృత్వ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థినులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ములకలచెరువు: స్థానిక గ్రంథాలయ కార్యాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను సర్పంచ్ రహమత్‌బీ , ఎంపీటీసీ అయిషా ప్రదానం చేశారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

నిమ్మనపల్లె : ప్రైవేట్ ప్యాసింజర్ వాహన యజమానులు, డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండల పరిధిలో తిరుగుతున్న ప్రైవేట్ ప్యాసింజర్ వాహన యజమానులు, డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని రాచవేటివారిపల్లె పంచాయతీ దిగువమాచిరెడ్డిగారిపల్లె చెరువు కట్టపై ఆటోను మినీ బస్సు ఢీకొని, ఒక మహిళ చనిపోవడంతో పాటు ఆరుగురు గాయపడటంతో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ప్రైవేట్ వాహనాల రికార్డులను తనిఖీలు చేశారు. డ్రైవర్ల లైసెన్స్‌లు పరిశీలించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

పెద్దమండ్యం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. జాతీయ బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరు రోజుల పాటు మండలంలోని గ్రామాలలో పాఠశాలల్లో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సంస్థ మండల కో ఆర్డినేటర్ నరసింహులు తెలిపారు. విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

రైతు సమస్యలు పరిష్కరించండి

పీలేరు : రైతు సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గిరీషాను ఇటీవల నూతనంగా జిల్లా రైతు సలహామండలి సభ్యులుగా ఎన్నికైన కోనేటి పరుశురాం కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాపూర్వకంగా కలిసి దుశ్శాలుతో సత్కరించారు. అగ్రికల్చర్ జేడీ బి. చంద్రానాయక్‌ను కలసి సత్కరించారు. రైతు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కాలనీ చిన్న, అక్కులయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

పెద్దతిప్పసముద్రం: మండలంలోని హైస్కూళ్లలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఈ నెల 21 నుంచి 24 వరకు ములకలచెరువు హైస్కూల్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఈఓ-2 గౌస్‌పీర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 21 నుంచి 22 వరకు భాషా ఉపాధ్యాయులకు, 23 నుంచి 24 వరకు సబ్జెక్టు ఉపాధ్యాయులకు శిక్షణ జరుగుతుందన్నారు. పిల్లల్లో అభ్యసనా సామర్థ్యం మెరుగుపరచడమే శిక్షణ ముఖ్య ఉద్దేశమన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో 9 మంది ఎంపిక

పీలేరురూరల్ : స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 9 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో జాయినింగ్ ఆఫ్ డాట్స్ సంస్థలకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. తమ కళాశాల మూడు సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.

కన్నెమడుగులో 'వైఏపీ నీడ్స్ జగన్'

తంబళ్లపల్లె: మండలంలోని కన్నెమడుగులో సర్పంచ్‌లు శ్యామలమ్మ, జ్యోతి, ఎంపీటీసీసభ్యులు మహేష్‌ల ఆధ్వర్యంలో సోమవారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన డిజిటల్ బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన బుక్‌లెట్స్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వం అమలు పరిచిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు చినరెడ్డి, పాల్గొన్నారు.

ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్

మదనపల్లె : ఇంటర్ యూనివర్సిటీ స్థాయి కరాటే, తైక్వాండో, జూడో పోటీల్లో జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి 6 బంగారు, 5 వెండి పతకాలు సాధించినట్లు కరస్పాండెంట్ డాక్టర్.ఆర్.గురుప్రసాద్ తెలిపారు. సోమవారం కళాశాలలో యూనివర్సిటీ క్రీడాపోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్.ఆర్.గురుప్రసాద్ మాట్లాడుతూ.. కళాశాలలో ఫైనల్‌ఇయర్ ఎంఎస్సీఎస్ చదువుతున్న ఎస్.మహమ్మద్‌యాసీన్ బాక్సింగ్‌లో 75 నుంచి 80కిలోల విభాగంలో బంగారు పతకం, తృతీయ సంవత్సరం బీసీఏ చదువుతున్న బాబాఫక్రుద్దీన్ తైక్వాండోలో 80కిలోలు, కరాటేలో 84 కిలోల విభాగంలో రెండు బంగారు పతకాలను సాధించారన్నారు. రెండో సంవత్సరం ఎంపీసీఎస్ చదువుతున్న జగదీష్ తైక్వాండో 54కిలోల విభాగంలో బంగారుపతాకాన్ని, ఫైనల్ ఇయర్ బీకాం చదువుతున్న చాణుక్య 84కిలోల విభాగం కరాటేలో బంగారు, తైక్వాండోలో వెండిపతకాన్ని సాధించారన్నారు. ప్రథమసంవత్సరం బి.కాం విద్యార్థి సి.నిఖిల్ జూడో 60కిలోల విభాగంలో వెండిపతకం , సెకండ్ ఇయర్ బీజెడ్‌సీ చదువుతున్న అబ్దుల్ వదూద్ తైక్వాండో 80 కిలోల విభాగంలో వెండి పతకం సాధించారన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి

పెద్దమండ్యం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అన్నారు. మండలంలోని ఎస్‌హోపల్లె గ్రామ సచివాలయయం వద్ద సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని కలిచెర్ల పాతూరురోడ్ సర్కిల్ వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అలాగే సచివాలయం పరిధిలోని కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధిపొందిన వివరాల డిజిటల్ బోర్డ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పీరమ్మ, ఎంపీడీఓ శ్రీధర్‌రావు, గ్రామ సర్పంచ్ బుక్కే పద్మావతమ్మ, మండల పార్టీ కన్వీనర్ చాంద్‌బాషా, ఆర్‌బికే చైర్మన్ చాను, జెఎస్‌వి కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, మాజీ సర్పంచ్‌లు నజీర్‌అహ్మద్, విజయకుమార్, నాయకులు తిరుపాల్ నాయక్, కేశవ, వలంటీర్‌లు పాల్గొన్నారు.

దేశానికే తలమానికంగా సంక్షేమ పథకాలు

వాల్మీకిపురం: దేశంలో ఎక్కడాలేనన్ని పథకాలు రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ నిర్మల అన్నారు. సోమవారం స్థానిక సచివాలయం 4లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు రావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విప్లవాత్మక పాలన అందిస్తున్నారని స్పష్టం చేశారు. ఏ గడపలోకి వెళ్లినా జగనే సీఎంగా రావాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, సర్పంచ్ గంగులమ్మ, ఈవోపీఆర్‌డీ పాండు, ఈవో ఉదయ్ కుమార్, నాయకులు కేశవ రెడ్డి, నీళ్లభాస్కర్, నరసింహులు, శ్రీధర్‌రాయల్, రాయుడు, కలీమ్, తదితరులు పాల్గొన్నారు.

కుల గణన సర్వే పక్కాగా నిర్వహించాలి

నిమ్మనపల్లె : సచివాలయ సిబ్బంది గ్రామ వలంటీర్ల సహకారంతో కులగణన సర్వే పక్కాగా నిర్వహించాలని డీఎల్‌డీఓ లక్ష్మీపతి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 27వ తేదీ నుంచి డిసెంబర్ 10 వతేదీ వరకు జరగనున్న కులగణన సర్వేపై సచివాలయ సిబ్బంది మండల స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులగణన నిర్వహించాల్సిన పద్ధతిని వారికి వివరించారు. 12 సచివాలయాల పరిధిలో కులగణన సర్వే నిమిత్తం ప్రత్యేక, అదనపు అధికారులను నియమించడం జరిగిందన్నారు. కులగణన సర్వే పటిష్టంగా చేయాలని సూచించారు. ఎంపీడీఓ శేషగిరిరావు, తహసీల్దార్ సీ.ఆర్.మంజుల, ఈవోపీఆర్డీ చలపతిరావు, మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కిషోర్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

– రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

వాల్మీకిపురం: అబద్ధాలతో ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికి ప్రయత్నిస్తున్న టీడీపీ ఇన్‌చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి రాబోవు రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాసిరకం మద్యం, పీలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి విషయమై నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. గత టీడీపీ హయాంలో నియోజకవర్గంలో ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధికి ఒక పైసా కూడా మంజూరు చేయలేదన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి ఢిల్లీలో కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కారితో స్వయంగా సంప్రదించి ప్రత్యేక ఒత్తిడి తీసుకొచ్చి ఈ రహదారి పనులను మంజూరు చేయించారన్నారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా పేరు గడించేందుకు కిషోర్ కుమార్ రెడ్డి పోటీ పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్, కురబకార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు, సచివాలయ కన్వీనర్ రాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి, నాయకులు ఆనంద, సుధాకర్, రమేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూమోనియా లేని బాల్యం ఆశిద్దాం

పీలేరు : న్యూమోనియా లేని బాల్యం ఆశిద్దామని డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ అన్నారు. సోమవారం స్థానిక గోపాల వీధిలో న్యూమోనియా నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూమోనియా వ్యాధి ఐదు సంవత్సరాల పిల్లలకు సోకే ప్రమాదముందని, వ్యాధిని నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస ఎక్కువుగా తీసుకోవడం, గురక, శరీరం చల్లబడడం, ఆహారం తీసుకోలేకపోవడం, రొమ్ము ఎముకలు, పక్కలు లోపలికి పోవడం లాంటి లక్షణాలు ఉంటే సమీప పీహెచ్‌సీలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎం భార్గవి, సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

మదనపల్లె సిటీ: ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ అధ్యాపకులు మోహనవల్లి అన్నారు. సోమవారం స్థానిక సీటీఎం రోడ్డులోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది.అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.